www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450



నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com



# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 239 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 18 మంగళవారం,నవంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 239 | Rangareddy | Editor : Yela.Purushotham | 18 Tuesday,November,2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


# భారతీయ వారసత్వ పరిరక్షణలో యువత కీలకం

### న్యూఢిల్లీ ఇంటెక్ చైర్మన్ అశోక్ సింగ్ ఠాగూర్.





మొయినాబాద్,17 నవంబర్ (నగర నిజం):భారతీయ వారసత్వ పరిరక్షణలో యువత పాత్ర ఎంతో కీలకమైందని న్యూఢిల్లీ ఇంటెక్ చైర్మన్ అశోక్ సింగ్ ఠాగూర్ అన్నారు. మైనా బాద్ మండల పరిధిలోని అండాపూర్ చౌరస్తా లో గల జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాలలో ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ ఇంటర్ చాప్టర్ 20 25 ట్రెజరీ ఫస్ట్ స్పేరింగ్ ఫ్యూచర్ అని దీంతో నిర్వహించిన కార్యక్రమాన్ని జేబిఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ గాయత్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యూఢిల్లీ ఇంటెక్ చైర్మన్ అశోక్ సింగ్ ఠాగూర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ యువత ఎంతో ముఖ్యమన్నారు టీచర్ అని దీంతో నిర్వహించిన ఈ కార్యక్రమం యువతకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు చరిత్ర అధ్యయనంలో న్యూ మీ మ్యాటిక్స్ ప్రాధాన్యం ఎంతో సంతరించుకుంటుందని సూచించారు నాగరికతల సాంస్కృతి ఆర్థిక వ్యవస్థ సామాజిక నిర్మాణం పరిపాలన ఒదిన జీవితం వంటి అంశాలపై అనేక కీలక సమాచారాన్ని అందిస్తాయని పేర్కొన్నారు సాహిత్యం పురావస్తు ఆధారాలకు ఇవి పరిపూర్ణ కరమని తెలిపారు భారత కథల వారసత్వం తరం నుంచి తరానికి అందించడానికి యువత కృషి చేయవలసిన అవసరం ఉందని తెలంగాణ స్టేట్ జ్యుడిషినల్ అకాడమీ మాజీ డైరెక్టర్ డాక్టర్ మంగారి రాజేందర్ అన్నారు భారతదేశంలోని కథల సంపన్నమైన వారసత్వాన్ని క్లుప్తంగా వివరించారు తాతలు భామలు, మనవరాళ్లకు చెప్పే కథలు సమాజ ఆచారాలు భావాలు జీవన విధానాలు వంటి అంశాలను అద్భుతంగా ప్రతిభంబిస్తాయని సూచించారు ప్రాంతీయ పురావస్తు సమాజ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించిన సమగ్ర వార్షిక కార్యచరణ ప్రణాళికను రంగారెడ్డి జిల్లా యాక్షన్ ప్లాన్ తో ముందుకెళ్తున్నామని ఇంటెక్ రంగారెడ్డి జిల్లా చాప్టర్ స్థాపక కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్జే గాయత్రి తెలిపారు ప్రణాళికలో భాగంగా హెరిటేజ్ వాకులు ఫీల్డ్ ఎక్స్ప్లో రేషన్ విద్యార్థి హెరిటేజ్ క్లబ్బులు యువత భాగ్యసామ్యం డిజిటల్ డాక్యుమెంటేషన్ కార్యక్రమాలు కమ్యూనిటీ అవగాహన స్థానిక చరిత్ర పరిశోధన ఉంటాయన్నారు రాష్ట్రాల మధ్య వారసత్వ సహకార విస్తరణ చేయడానికి తోడ్పడుతుందని తెలిపారు ఇంటెక్ మాజీ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు ఆర్ వేద కుమార్ మణికొండ మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్ర ఈ రాష్ట్రాలలో విస్తరించాలని ప్రతిపాదన చేశారని సూచించారు తద్వారా పురావస్తు పరిశోధనలు చరిత్రక ఆధారాలు అధ్యయనం వారసత్వ డాక్యుమెంటేషన్ సంయుక్త పరిరక్షణ సమన్వయం సాధించవచ్చునని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఇంటెక్ తెలంగాణ కన్వీనర్ సబ్జాక్ సాహిత్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి. చాప్టర్ కో కన్వీనర్ ఆర్ జి సునీల్ కుమార్ అధ్యాపకులు, విద్యార్థులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో 'రాక్ ఎన్ రోల్ ఉమెన్స్ ఎక్స్‌క్లూజివ్' స్టోర్ ఘనంగా ప్రారంభం







ఎల్బీనగర్, నవంబర్ 17, (నగర నిజం) వనస్థలిపురం రైతు బజార్ ప్రాంతంలో "రాక్ ఎన్ రోల్" మహిళల ప్రత్యేక వస్త్రాలయం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ ముఖ్య అతిథులుగా టి పి సి సి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, బి.ఎన్.రెడ్డి మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్, మన్సురాబాద్ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్, కలిసి ప్రారంభించారు స్టోర్ నిర్వాహకులు "కోయడ కిరణ్ గౌడ్" మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా ప్రారంభోత్సవ ఆఫర్లు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. "ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్‌గా కేవలం 499కే మూడు కుర్తీలు, లెగ్గిన్స్ లేదా నైటీస్ ఏ మూడు వస్త్రాలైన ఎంపిక చేసుకునే అవకాశం కల్పించాం" అని చెప్పారు. మహిళలకు సంబంధించిన అన్ని రకాల డ్రెస్‌లు, ట్రెండింగ్ కలెక్షన్స్ సరసమైన ధరలకు లభిస్తాయని తెలిపారు. ఈ ప్రత్యేక అవకాశాన్ని మహిళలు తప్పక వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# వనపర్తి మహిళా సమైక్య ట్రాక్టర్ సామాగ్రి తొలగింపు బాధ్యులపై చర్యలు కోరుతున్న ఫిర్యాదు



వనపర్తి, నవంబర్ 17, (నగర నిజం) :వనపర్తి మండల మహిళా సమైక్యకు సి హెచ్ సి స్కీమ్ ద్వారా మంజూరైన ట్రాక్టర్‌పై నాణ్యత లోపించిన సామాగ్రి అమర్చిన ఘటనపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్యకు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు అందింది.ట్రాక్టర్‌ను షోరూం నుంచి వచ్చినట్లుగానే ఉపయోగించాల్సిన సమయంలో, అసలు అమరికలను తొలగించి తక్కువ నాణ్యత గల సామాగ్రిని అమర్చినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళా సమైక్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రజా ధనం వృథా అయినట్టు వెల్లడించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, అమర్చిన సామాగ్రిని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.ఫిర్యాదులో పాల్గొన్నవారు: సీనియర్ జర్నలిస్ట్ ఎర్రమన్ను బాలరాజు మాదిగ, జై భీమ్ అణగారిన కులాల పొలిటికల్ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము రాములు మాదిగ, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎడవల్లి వీరప్ప.

# నగరనిజం

# జిల్లా అనుబంధం

# పట్టుబడిన ఇసుకను వేలం వేసిన అధికారులు


## -ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు.

### -నార్సింగి మండల తహసీల్దారు గ్రేసీబాయ్



మెదక్ బ్యూరో : నగర నిజం: నార్సింగి న్యూస్ నవంబర్ 17:గత రెండురోజుల క్రితం నార్సింగి మండల కేంద్రం సమీపంలోని ఓ రైతు వ్యవసాయ క్షేత్రంలో అక్రమంగా నిల్వ ఉంచిన 15 ట్రాక్టర్ల లోడు ఇసుకను అధికారులు సీజ్ చేసిన విషయం తెలిసిందే.ఐతే సోమవారం నాడు జిల్లా భూగర్భ గనుల తవ్వకాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు సీజ్ చేసిన ఇసుకను స్థానిక తహశీల్దారు గ్రేసీబాయ్ ఎంపీడీవో ప్రీతి రెడ్డిల సమక్షంలో ఎస్సై సృజన పోలీసు బందోబస్తు మధ్య సోమవారం వేలం వేశారు.ఇట్టి వేలం పాట అధికారికంగా 36,000=00 నుండి ప్రారంభించగా నార్సింగి స్థానికులు బోండ్ల రాకేష్ 1,99,000=00 రు.లకు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ.... మండల శివారులో ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా !! నిల్వ చేసినా !! కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ఎంపీడీవో ఎమ్మార్వో కార్యాలయాల సిబ్బంది పోలీసు అధికారులు గుత్తేదారులు పాల్గొన్నారు.

# వివాహ రిసెప్షన్‌లో నూతన వధూవరులను ఆశీర్వదించిన వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు



రంగారెడ్డి జిల్లా: నగర నిజం నవంబర్ 17 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ వాస్తవ్యులు మొగిలి భారతమ్మ బాలయ్య ఆహ్వాన మేరకు దంపతుల కనిష్ట పుత్రుడు మహేష్ వివాహ మనస్వి (అనూష) యొక్క రిసెప్షన్ మిడ్జిల్ మండల కేంద్రంలోనీ వి కన్వెన్షన్ లో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులకు లకు శుభాకాంక్షలు తెలియజేసి అక్షింతలు వేసి ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు ఈకార్యక్రమంలో వెల్జాల్ మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ అంజయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు ఎం ఎ.అజీజ్ నాయకులు టి కృష్ణయ్య గౌడ్, సి.లింగం యాదవ్, ఎస్ సంపత్ , ఏ కృష్ణ గౌడ్, సి దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# సహృదయ ఆహ్వానం - ఆప్యాయ ఆతిథ్యానికి సాక్ష్యం

### మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్











కుత్బుల్లాపూర్ నవంబర్ 17( నగర నిజం ప్రతినిధి ):సహా స్నేహితులు ప్రవీణ్, రమేష్, రత్నచారి తదితరులు కలిసి, రాబోయే శుభకార్యానికి ప్రముఖులను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి , ప్రాణి సంరక్షణ, డెయిరీ అభివృద్ధి ఫిషరీస్, క్రీడలు మరియు యువ వ్యవహారాల శాఖ మంత్రి, తెలంగాణ ప్రభుత్వంపొన్నం ప్రభాకర్ , రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి, తెలంగాణ ప్రభుత్వం శివసేన రెడ్డి , చైర్మన్, క్రీడల అధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెట్టు సాయి కుమార్, చైర్మన్, ఫిషరీస్ ఫెడరేషన్, తెలంగాణ ప్రభుత్వంతుమ్మల యుగంధర్, యువ, చురుకైన నాయకుడుఅందరికీ హృదయపూర్వక ఆహ్వానం అందజేయబడింది.ఈ ఆహ్వాన కార్యక్రమం స్నేహభావంతో, మర్యాదా పూర్వకంగా, ఆనందోత్సాహ వాతావరణంలో జరిగింది.ఆతిథ్య సత్కారం నిర్వహించిన వారు మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు.

# ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము ఆధ్వర్యంలో 23వ రోజు నిత్యాఅన్నదానం

## అన్నదాత ప్రభులు పడిపూజ,

**కొప్పుల ఉపేందర్ రెడ్డి , పి.సిసి రా - అనుష్క నాదివాడే కుటుంబ సభ్యులు**



మన్సూరాబాద్ ,నవంబర్ 17, (నగరనిజం) : మన్సూరాబాద్, సహారా రోడ్ లోని శ్రీ మహా గణపతి,సుబ్రహ్మణ్య, లలితా కామేశ్వర స్వామి, శ్రీ దాసాంజనేయ, నవగ్రహ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము సౌజన్యంతో నిత్యా ఆన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఆధ్వర్యంలో సుమారుగా 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... నిత్యాన్నదానం కి సహకరించిన అన్నదాత ప్రభులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.

# శ్రీ అయ్యప్ప టూర్స్ ఆధ్వర్యంలో యాత్రకు ఏర్పాట్లు

యాత్ర బయలుదేరే స్థలం : శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం, మనసురాబాద్, ఎల్‌బి నగర్, హైదరాబాద్.

**వివరాలు నమోదు కోసం**

**ఫోన్ నెంబర్స్: 80196 95959, 79957 92539, 91824 05353**

శ్రీ అయ్యప్ప స్వామి భక్తుల కోసం శ్రీ అయ్యప్ప టూర్స్ ఆధ్వర్యంలో గురు స్వామి కె.సత్యప్రియ నేతృత్వంలో ప్రత్యేక యాత్రను నిర్వహిస్తున్నారు. ఈ యాత్ర 2025 డిసెంబర్ 1, 10, 18, 29 తేదీలతో పాటు 2026 జనవరి 6న తేదీల్లో బయలుదేరుతారు.ఈ యాత్రలో భక్తులు గొకర్ణ, ఇరుగంజి, మురుగేశ్వర్, కొల్లూరు, ఉడిపి, శృంగేరి,హరినాడ్, ధర్మ స్థలి, కుక్కి, గురువాయూర్, ఏరిమేలి, పంభ, సన్నిధానం, మదురై, శ్రీరంగం, అరుణాచలం, కంచి,తిరుపతి, శ్రీశైలం,హైదరాబాద్ ప్రాంతాలను దర్శించనున్నారు. శ్రీ అయ్యప్ప టూర్స్,శ్రీ అయ్యప్ప పూజ స్టోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ యాత్రకు సంబంధించి వివరాలు నమోదు కోసం **ఫోన్ నెంబర్: 80196 95959, 79957 92539, 91824 05353** నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు గురు స్వామి జి.పాలచంద్రారావు తెలిపారు.యాత్రికుల సౌకర్యార్థం వసతి, భోజనం, దర్శన ఏర్పాట్లు సమగ్రంగా చేయబడ్డాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# తెలంగాణ ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2025 ఘనంగా ప్రారంభం

**కుంచెట్టి ఖేల్ క్షేత్ర ఆధ్వర్యంలో తెలంగాణలో అతిపెద్ద క్రీడా పాఠశాల విప్లవానికి నాంది**












ఎల్బీనగర్, నవంబర్17, (నగర నిజం): తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు కుంచెట్టి ఖేల్ క్షేత్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2025 సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో మూడు రోజులపాటు ఉత్తేజభరితంగా ప్రారంభమైంది. ఈ సోమవారం నాడు జిమ్నాస్టిక్స్, ఖో-ఖో, కిక్ బాక్సింగ్ క్రీడలను విజయవంతంగా ప్రారంభించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వేలాది మంది విద్యార్థులు పాల్గొంటుండటంతో ఈ ఛాంపియన్‌షిప్ రాష్ట్రంలోనే అతిపెద్ద పాఠశాల క్రీడా వేదికగా నిలిచింది. మొత్తం 11 క్రీడా విభాగాల్లో పోటీలు జరగనున్న ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా కె. ప్రియాంక సాగర్ (అంతర్జాతీయ రిథమిక్ జిమ్నాస్టిక్స్ కోచ్), కె. మహేశ్వర్, కె. భవానీ ప్రసాద్ (సీఈఓ), ఎస్.ఆర్. ప్రేమ్‌రాజ్, బి. వెంకటేష్ ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, రాష్ట్రంలో పాఠశాల స్థాయిలో ఇలాంటి సమగ్ర క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని, ఇది భవిష్యత్ క్రీడా ప్రతిభలకు బలమైన వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# జిల్లాలో రోడ్లు అన్నీ అస్తవ్యస్తం

**జిల్లాలో రోడ్ల సమస్యలను పరిష్కరించండి**

**వామపక్షాల ఆధ్వర్యంలో జిల్లా రోడ్లభవనాల కార్యాలయం ముట్టడి**

**జిల్లాలో రోడ్లన్నీ బాగు చేయాలని వామపక్షాల డిమాండ్**







వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17 నగర నిజం : జిల్లాలో రోడ్లన్నీ అస్తవ్యస్తం. అస్తవ్యస్తమైన రోడ్లను బాగు చేయాలని ఆర్ అండ్ బి కార్యాలయం ముట్టడి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై మహేందర్, సిపిఐ జిల్లా నాయకులు ఈ గోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ జిల్లాలో అతి తీవ్రమైన రోడ్ల సమస్యను వెంటనే పరిష్కరించడంలో పాలకవర్గాలు విఫలమవుతున్నాయని అనునిత్యం రక్తపాతం అవుతున్న వికారాబాద్ జిల్లా రోడ్లను బాగు చేయాలని జిల్లా అనుసంధానం చేస్తూ ఉన్నటువంటి ప్రధాన రహదారులను మరియు గ్రామాలకు, మండల కేంద్రాలకు వెళ్లే రోడ్లను బేషరతుగా మరమ్మలు చేయాలని వికారాబాద్ జిల్లా మీదుగా జాతీయ రహదారిని మరియు జిల్లాలో పెండింగ్లో ఉన్న వివిధ బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రోడ్ల విషయంలో స్థానిక ఎంపీ మరియు మంత్రులు ఎమ్మెల్యేలు కాలయాపన చేస్తూ ప్రజలను మభ్య పెట్టడం కాదు తక్షణ పరిష్కారం వెతకాలి. ముఖ్యమంత్రి నియోజకవర్గం డెవలప్మెంట్ కోసం వేసినటువంటి “కడ”(కొడంగల్ రూరల్ డెవలప్మెంట్ అథారిటీ) ని జిల్లా మొత్తానికి విస్తరించేలా (వికారాబాద్ జిల్లా రూరల్, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) నీ ఏర్పాటు చేసి దానికోసం ప్రత్యేకమైన నిధులు కేటాయించి జిల్లా మొత్తాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కేవలం కొడంగల్ కోసం కాకుండా జిల్లా మొత్తం అభివృద్ధి కోసం దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాల అవసరమైనటువంటి రోడ్లన్నింటినీ గుర్తించి వెంటనే నిధులు మంజూరు చేయించి యుద్ధ ప్రాతిపానాక న పనులు పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలన్నారు. జిల్లాలో చాలావరకు గ్రామాలలో, మున్సిపాలిటీలలో సిసి రోడ్లు అవసరం లేకపోయిన మంచిగా ఉన్న రోడ్లను తవ్వి మరి కొత్త రోడ్లన్నీ ఏర్పాటు చేస్తున్నారు. అవసరమైనటువంటి ప్రధాన రహదారులను బాగు చేయడం లేదన్నారు.రోడ్ల కోసం కాంట్రాక్టర్ల కాంట్రాక్టర్ల కోసం రోడ్ల అర్థం కాని పరిస్థితి వికారాబాద్ జిల్లాలో కొనసాగుతుంది ఇది సరైన విధానం కాదని అవసరం ఉన్నచోట్లనే నూతన రోడ్ల పనులు ప్రారంభించాలన్నారు . జిల్లాకు ముఖ్యమైన ప్రధాన రోడ్లను మొదటి ప్రాధాన్యతగా గుర్తించి వాటిని వెంటనే పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వై గీత, బి మల్లేష్, సతీష్, అక్బర్, సుదర్శన్, లాలయ్య, నర్సింలు పాల్గొన్నారు

# కాలకల్ గ్రామంలో కాంగ్రెస్ నేతలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



మెదక్ బ్యూరో నగరనజం: మెదక్ బ్యూరో నగరనజం :మనోహరాబాద్ మండలం కాలకల్ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ అశోక్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడిని గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి శనివారం పరామర్శించారు. ఆయన సంఘటన వివరాలు తెలుసుకుని త్వరితగతి కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం గ్రామంలోని గంగిడి మల్లారెడ్డి తల్లి మరణంతో వారి కుటుంబ సభ్యులను నర్సారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు లబ్ధి పీర్ల శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు పెంట గౌడ్, మాజీ ఎంపీపీ విట్టల్ రెడ్డి, వీరబోయిన గోపాల్, మాజీ ఉప సర్పంచ్ తుమ్మల రాజు యాదవ్, ఉట్ల సత్యనారాయణ, కొత్తకాపు శ్రీనివాసు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు పానుగల్ మండలంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన



వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 17 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) పానగల్ మండలం లో నేడు మంగళవారం నాడు పర్యటించినట్లు మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మాజీ జడ్పిటిసి కేతపల్లి రవి ,సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం 9:00 గంటలకు పానుగల్ మండల లో ఏర్పాటు చేసిన ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభిస్తారుఅనంతరం మాధవారావు పల్లి ఇంద్రమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం కార్యక్రమం ఉదయం 9:30 ఉదయం ఉంటుంది పానుగల్ మాధవరావుపల్లి శాగాపూర్ కదిరిపాడు బీటీ రోడ్డు శంకుస్థాపన చేయనున్నారు ఈ యొక్క కార్యక్రమాలకు మండలంలోని ముఖ్య నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# జర్నలిస్ట్ నర్సింగ్‌ను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్

**బంజారాహిల్స్ స్టార్ ఆసుపత్రిలో నర్సింగ్ కు పరామర్శ**

**త్వరగా కోలుకోవాలని నరేందర్ ఆకాంక్ష**





రాజేంద్రనగర్,నవంబర్ 17(నగరనిజం ప్రతినిధి): గుండెపోటుతో పాటు తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్ బంజారాహిల్స్ లోని స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శంషాబాద్ జర్నలిస్ట్ వి6 , వెలుగు రిపోర్టర్ మంచర్ల నర్సింగ్ రావు ను రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ పరామర్శించారు. సోమవారం రాత్రి బంజారా హిల్స్ లోని స్టార్ హాస్పిటల్ కు వెళ్లిన నరేందర్.... ఆసుపత్రిలో నర్సింగ్ రావు ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల వెలికితీతలో అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్యన వారధిగా నిలిచే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. నిత్యం విధి నిర్వహణలో చురుకుగా ఉండే శంషాబాద్ జర్నలిస్ట్ వి6 మరియు వెలుగు రిపోర్టర్ మంచర్ల నర్సింగ్ రావు గుండెపోటుతో పాటు తీవ్ర అనారోగ్యానికి గురి కావడం పట్ల జెల్లపల్లి నరేందర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దేవుడి దయతో నర్సింగ్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు: బండి రమేష్




కూకట్పల్లి నవంబర్ 17,(నగర నిజం ప్రతినిధి) :సోమవారం కే పి హెచ్ బి కాలనీ డివిజన్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి జన్మదిన వేడుకలు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ హేమ దుర్గ భవన్ ఆఫీసులో ఘనంగా జరిగాయి టిపిసిసి ఉపాధ్యక్షుడు,కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అరవింద్ రెడ్డి ని ఆశీర్వదించి బర్తడే కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు .కాంగ్రెస్ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు,కాంగ్రెస్ పార్టీ ప్రోత్సాహం ఉంటుందని పార్టీ అధికారంలోకి వచ్చాక చాలామంది కార్యకర్తలకు నాయకులకు పదవులు లభించాయి.అని, భవిష్యత్తులో కష్టపడే కార్యకర్తలకు మరిన్ని పదవులు లభిస్తాయి అని, వారికి నా అండదండలు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడికిటి గోపాల్ చౌదరి ,నితీష్ గౌడ్, రాజు ముదిరాజ్,మనోజ్ కుమార్, సింగం పవన్, సాయి వర్మ ,ఉపేంద్ర, నాగేశ్వరరావు, శేషు ,ఆనంద్, అంజి పాండురంగ రాజ్ కుమార్,జమీర్, నజీర్ ,షఫీ ,బషీర్, సుల్తాన్ , మోయిస్, ఇస్మాయిల్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కేపీహెచ్బీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్ నవంబర్ 17 ((నగర నిజం ప్రతినిధి ):కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ హేమ దుర్గ భవన్ ఆఫీసులో ఈరోజు కేపీహెచ్బీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని అరవింద్ రెడ్డిని ఆశీర్వదించి, బర్త్డే కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచి కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక మంది కార్యకర్తలు, నాయకులు పదవులు పొందారని, భవిష్యత్తులో మరిన్ని కష్టపడే కార్యకర్తలకు అవకాశాలు తప్పక వస్తాయని బండి రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిడికిటి గోపాల్ చౌదరి, నితీష్ గౌడ్, రాజు ముదిరాజ్, మనోజ్ కుమార్, సింగం పవన్, సాయి వర్మ, ఉపేంద్ర, నాగేశ్వరరావు, శేషు, ఆనంద్, అంజి, పాండురంగ రాజ్ కుమార్, జమీర్, నజీర్, షఫీ, బషీర్, సుల్తాన్, మోయిస్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీ వ్యతిరేకంగా గాంధీ భవన్‌లో యువజన కాంగ్రెస్ మహా నిరసన




వలిగొండ నవంబర్ 17:( నగర నిజం)తెలంగాణలో పెరుగుతున్న ఓటు చోరీ, అసత్య ప్రచారాలు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే తంత్రాలపై తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ రోజు గాంధీ భవన్‌లో తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహా నిరసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమానికి జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చీబ్ గారు ముఖ్య అతిథిగా హాజరై యువతతో కలిసి పోరాట గర్జన వినిపించారు. ప్రజాస్వామ్య రక్షణ పట్ల యువత ఒకటిగా నిలబడి ఇలాంటి అక్రమాలను అడ్డుకునే బాధ్యతను తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయే హక్కును హరిస్తే అది ప్రజాస్వామ్యానికి ముప్పని స్పష్టం చేశారు. ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న అవకతవకలపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని 'ఓటు మా హక్కు – దొంగ ఓట్లకు బై బై' అంటూ నినాదాలు చేశారు.గాంధీ భవన్ ఆవరణలో యువత ఉత్సాహం, ఉద్వేగం, నినాదాలతో నిరసన కార్యక్రమం హోరెత్తి ప్రజాస్వామ్య పరిరక్షణకు యువజన కాంగ్రెస్ సంకల్పాన్ని మరింత బలపరిచింది.

# రైతును మోసం చేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, నవంబర్, 17,(నగరనిజం): గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ టీఆర్ఎస్ పాలనలో రైతు రాజుగా బ్రతికాడని, అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయిందని ఆయన విమర్శించారు.వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి రైతులను మోసం చేసినట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఎమ్మెల్సీ యాదవరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల పేరిట పంటలను పూర్తిగా కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని ఆయన మరోసారి మండిపడ్డారు.కరోనా కాలంలో కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మాజీ సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని సజావుగా నడిపించారని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి ప్రణాళిక లేకుండా వ్యవహరించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యాఖ్యానించారు.యూరియా కోసం రైతులు వారాల తరబడి తిరిగినా దొరికే పరిస్థితి లేదని, వ్యవసాయ పనులు ఆగిపోయాయని ఎమ్మెల్సీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు సమస్యలపై దృష్టి సారించి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్ర చికెన్ సెంటర్ యూనియన్ అసోసియేషన్ సమావేశం



**గజ్వేల్ ప్రజ్ఞాపూర్, నవంబర్, 17,(నగర నిజం): నాగారం లో తెలంగాణ రాష్ట్ర చికెన్ సెంటర్ అసోసియేషన్ సభ్యులు శేఖర్ వరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో మీటింగ్లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ చికెన్ సెంటర్ యూనియన్ అధ్యక్షులు మెతుకు సాయిబాబా హాజరు కావడం జరిగింది**

## వర్కట్ పల్లి-నేలపట్ల రహదారి మరమ్మత్తులు, ఈదుల వాగుపై బ్రిడ్జి నిర్మాణం

# అత్యవసరంసిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్



వలిగొండ నవంబర్17( నగర నిజం )యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో వర్కట్ పల్లి–నేలపట్ల గ్రామాల మధ్య బీటీ రహదారి దుర్దశ, తరచూ ప్రమాదాలకు గురిచేస్తున్న ఈదుల వాగు సమస్యలపై సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఘాటుగా స్పందించారు. సోమవారం వరకట్పల్లి గ్రామంలో సిపిఎం గ్రామీణ కుటుంబాల సర్వే సందర్భంగా మాట్లాడిన ఆయన, దశాబ్దాలుగా ఈ మార్గం ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.స్వామి మాట్లాడుతూ "వర్కట్‌పల్లి–నేలపట్ల మధ్య బీటీ రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి. చిన్నపాటి వర్షాలు కురిసినా ఈదుల వాగులో నీరు చేరి ప్రయాణం స్తంభిస్తుంది. ఉద్యోగాలు, పనుల కోసం చౌటుప్పల్ వెళ్లే వందలాది మంది ప్రతిరోజూ ప్రాణాలకు తెగించి వాగు దాటుతున్నారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సమస్యను పరిష్కరించలేకపోయారు. ఇప్పుడు రెండు చోట్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నా పరిస్థితి మారలేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటీవల ఈదుల వాగులో నీరు పెరగడంతో కారులో వెళ్తున్న ఏడుగురు చిక్కుకుపోయిన సంఘటనను గుర్తుచేస్తూ, పెద్ద ప్రమాదం తప్పిందని, ప్రభుత్వం ఇకనైనా మేల్కొని వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.పొద్దుటూరు, వర్కట్‌పల్లి, సంగం గ్రామాల వందలాది మంది యువకులు చౌటుప్పల్ పరిశ్రమల్లో పనిచేస్తుండడంతో, ఏ క్షణంలో వాగు నిండిపోతుందో తెలియని పరిస్థితిలో వారి జీవనోపాధి ప్రమాదంలో పడుతోందని స్వామి ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా పొద్దుటూరు–వర్కట్‌పల్లి మధ్య పూర్తిగా దెబ్బతిన్న రోడ్డుకు కూడా అత్యవసరంగా మరమ్మత్తులు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం వరకట్పల్లి శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి, చేగురి నరసింహ, రోండి మల్లేష్, మాడుగుల వెంకటేశం, లక్ష్మయ్య, కృష్ణవేణి, కేసాని రాములు తదితరులు పాల్గొన్నారు.

# సంగెం భీమలింగేశ్వర కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక దర్శనం

## భక్తి శ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా జరిగిన మహోత్సవం



వలిగొండ నవంబర్17( నగర నిజం )వలిగొండ మండలం సంగెంలో సోమవారం జరిగిన శ్రీ భీమలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధల నడుమ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ప్రత్యక్షంగా వీక్షించి, సంగెం శివయ్యను దర్శించుకున్నారు.ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ"సంగెం భీమలింగేశ్వర స్వామి కళ్యాణం మన ప్రాంత భక్తుల ఆధ్యాత్మిక ఏకత్వానికి ప్రతీక. ప్రతి ఏడాది మరింత శోభాయమానంగా జరుగుతూ ప్రజలకు ఆనందం, శాంతి, సమృద్ధిని ప్రసాదిస్తోంది. దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి కట్టుబడి ఉన్నాం," అని అన్నారు.కళ్యాణోత్సవంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దంపతుల వరాలను పొందారు. కార్యక్రమం పూర్వాహ్నం నుంచే ఘనంగా సాగి, దేవాలయ ప్రాంగణం భక్తి రసమయం అయింది.



# విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలి

## నవల్గా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన బషీరాబాద్ ఏపిఎం పద్మారావు, ఏపిఓ శారదాలి



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 17: విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని బషీరాబాద్ ఏపిఎం పద్మారావు, ఏపిఓ శారదా, కార్యదర్శి వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలోని నవల్గా గ్రామంలో ప్ర భుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మ ధ్యాహ్న భోజనానికి వినియో గిస్తున్న పాత్రలను, వంటగదిని, వంట సామాగ్రి నిలువ చేస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలిం చి సూచనలు చేశారు. అనం తరం వారు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఏజెన్సీ వారు, ఉపాధ్యాయులు ఎటువంటి రాజీ పడవద్దన్నారు. విద్యార్థులు, వారి తల్లితండ్రుల సూచనలు,అభిప్రాయాలనుపరిగణలోకి తీసుకోవాలని, మధ్యాహ్న భోజనం రుచి, శుచి తప్పనిసరిగా ఉండేలా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు, పెద్దలు , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కౌమార దశ పిల్లల ప్రవర్తన మార్పుపై ప్రత్యేక కౌన్సిలింగ్ పై నెలరోజుల స్పెషల్ డ్రైవ్

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో: నగర నిజం: రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కౌమారదశ పిల్లల ప్రవర్తనలో మార్పుపై ఒక నెల రోజులపాటు ( 14 నవంబర్ నుంచి...14 డిసెంబర్ వరకు ) స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశం కౌమార దశలో ఉన్న బాలబాలికల వారి మానసిక ప్రవర్తన, ఆరోగ్యం పై అవగాహన ,అనుకూల ప్రతికూల మార్పులు, ఒత్తిడి, ఆత్మవిశ్వాసం, విద్యపై అవగాహన, ఇలాంటి కార్యక్రమాలపై జిల్లా స్థాయిలో అవగాహన కల్పించబడుతుందన్నారు.కౌమార దశ పిల్లల్లో భయం , వ్యాకులత, అసమర్థత, నిర్లక్ష్యం లాంటివి విడనాడి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ తెలంగాణ రాష్ట్రంలో నే మొట్టమొదటిసారిగా మన మెదక్ జిల్లాలో నిర్వహించడం ఈ జిల్లాలోని కౌమార దశ పిల్లలకు ఒక గొప్ప అవకాశం గా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కౌమారదశ విద్యార్థులకు, కౌమారదశ పిల్లల తల్లిదండ్రులు ఎలాంటి సమస్యలు ఉన్న కౌన్సిలింగ్ కోసం 9491098181 అనే టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హేమా భార్గవి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21 న కొల్లాపూర్ లోని జరిగే బహిరంగ సభకు మంత్రి వాకిటి శ్రీహరిని ఆహ్వానించిన ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్





హైదరాబాద్ :నగర నిజం నవంబర్ 17 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)సెక్రటేరియట్ వారి ఛాంబర్ లో సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి కొల్లాపూర్ లో జరగబోయే బహిరంగ సభకు ఆహ్వానించిన ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో జరగబోయే భారీ బహిరంగ సభకు ఈ నెల 21//11//2025 శుక్రవారం రోజున ప్రపంచ మత్స్యకార దినోత్సవ సందర్భంగా వాకిటి శ్రీహరి ముదిరాజ్ మంత్రివర్యులు ని మర్యాదపూర్వకంగా కలిసి ఈ యెక్క భారీ బహిరంగ సభకు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా ఆహ్వానించిన..ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ వారితో పాటు భయ్యా వెంకటస్వామి ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి,పెబ్బేటి కృష్ణయ్య సింగిల్ విండో చైర్మన్,గడ్డికోపుల ఎల్లయ్య పెద్దకొత్తపల్లి మత్స్యకార సంఘం అధ్యక్షుడు,భాషమోని సైదులు నాగర్ కర్నూల్ జిల్లా మత్స్యకార నాయకులు,గట్టు ఆంజనేయులు,పసుపుల మల్లయ్య,పుట్ట ఆంజనేయులు,అనుకలి విష్ణు,బాల నారాయణ,శివమణి,తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతు వివరాలను డాటా ఎంట్రీ చేయాలి

### రైతులకు వెంటనే డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలి

### ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు సూచించారు





వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 17 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)జిల్లాలో నిర్ధారించిన వరి కొనుగోలు కేంద్రాలను అన్నింటిని వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం నాడు సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో వరి కొనుగోలు పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. పానగల్ మండలంలో కోతలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, ఐకెపి, సహకార సంఘం వారు సమన్వయం చేసుకొని వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో వరి కోగోలు వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యం, రైతు వివరాలను వెంటనే ఆన్లైన్ లో డేటా ఎంట్రీ చేసి రైతుకు సత్వరమే డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యానికి, ఆన్లైన్ లో చేసిన డేటా ఎంట్రీ కి పొంతన లేదని, డేటా ఎంట్రీ అంత ఆలస్యం ఎందుకు అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు నుండి వడ్లు తూకం చేసుకొని మిల్లుకు పంపిన వెంటనే రైతుకు డబ్బులు పడే విధంగా వెంట పడాలని ఇదే ప్రధాన బాధ్యత అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 291 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 13,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, అందులో 10,682 మెట్రిక్ టన్నులు మిల్లులకు తరలించి 6000 మెట్రిక్ టన్నులకు మాత్రమే ఆన్లైన్ ఎంట్రీ చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 876 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంజరిగిందన్నారు. రైతులకు డబ్బులు పడే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో నిబంధనల ప్రకారమే కొనుగోలు చేయాలని, ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా వాడే విధంగా చూడాలన్నారు. నాణ్యమైన వడ్లు ఇస్తే మిల్లర్లు ఒక్క గ్రాము కూడా తరుగు తీయకుండా బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. వడ్లు తరలించే అన్ని వాహనాలకు జియో ట్యాగింగ్ చేయాలని, సేకరించిన వడ్లు ఉంటే కేటాయించిన మిల్లులో ఉండాలి లేదంటే గోదాములో ఉండాలి తప్ప పక్కదారి పట్టడానికి వీలు లేదన్నారు. మిల్లర్ల నుండి బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని, బ్యాంకు గ్యారంటీ ఇవ్వని మిల్లర్లు ప్రైవేట్ మిల్లింగ్ సైతం చేసుకోడానికి వీలు లేదన్నారు. బ్యాంకు గ్యారంటీ ఇవ్వని మిల్లులను వెంటనే సీజ్ చేయాల్సిందిగా సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు.వరి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అలసత్వం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. జగన్మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, కోఆపరేటివ్ అధికారి ఇందిరా, ట్రాన్స్పోర్ట్ అధికారి మానస, మార్కెటింగ్ అధికారీ స్వరణ్ సింగ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది.తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# వివాహా రిసెప్షన్ లో నూతన వధూవరులను ఆశీర్వదించన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ కేతేపల్లి రవి



**వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 17(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)వనపర్తి పట్టణంలోని కళ్యాణ్ సాయి ఫంక్షన్ హాల్లో సోమవారం నాడు రిసెప్షన్ జరిగిన ఎంపీడీవో ప్రసన్న కుమారి దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుడు.ప్రశ్రషా.స్పందన..ల వివాహ రిసెప్షన్ లో పాల్గొని నూతన దంపతులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పానుగల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. మాజీ జడ్పీటీసీ కేతేపల్లి రవి తదితరులు ఉన్నారు.**

# ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా తెలుసుకోవాలి

### నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా చర్యలు తప్పవు

### రోడ్లపై పార్కింగ్‌కు నివారణకు షాపుల యజమానులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పిస్తున్న ..ట్రాఫిక్ ఎస్సై :సురేందర్



వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 17(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)వనపర్తి పట్టణంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్.,ఆదేశాల మేరకు సోమవారం నాడు షాపుల యజమానులతో రోడ్లపై పార్కింగ్ నియమాలు, ట్రాఫిక్ నియంత్రణ మరియు ప్రజా రవాణాకు అడ్డంకులు కలగకుండా ఎలా ఉండాలి అనే అంశాలపై వనపర్తి జిల్లా ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ట్రాఫిక్ శాఖ అధికారులు వ్యాపారులకు పార్కింగ్ నియమాలను వివరించడంతో పాటు, రహదారులు ప్రజలకేనని మరియు నియమాలను పాటించడం ప్రతి వ్యాపారుల సామాజిక బాధ్యతని అందుకు షాప్ యజమానులు కూడా స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు.ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ.. సమాజం కోసం రోడ్డు, కోసం నియమాలు అవసరం. షాపుల ముందు వాహనాలు నిలిపివేయడం వల్ల రోడ్లు బ్లాక్ అయి అత్యవసర సేవలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని అందరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గి, పట్టణం మరింత క్రమబద్ధంగా మారుతుంది. ముందుగా అవగాహన, తర్వాత అమలు ఇది మా విధానం. కానీ, తరచూ తప్పులు పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తప్పవు. రోడ్డు సంస్కృతి మారితేనే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయి. పోలీసులు మాత్రమే కాదు, ప్రతి పౌరుడు, వ్యాపారి కూడా బాధ్యతతో ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# టియు డబ్ల్యూ జే (ఐ జె యు) సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం



తూప్రాన్, 17 నవంబర్, (నగర నిజం) :తూప్రాన్–మనోహరాబాద్ మండలాల్లో నిర్వహించిన టియు డబ్ల్యూ జే (ఐ జె యు) సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తైంది. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ శర్మ హాజరై జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు విధానాలపై సూచనలు ఇచ్చారు.తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని అతిథి గృహంలో నిర్వహించిన ఈ సమావేశంలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పథకాలు, అమల్లో ఉన్న కార్యక్రమాలను శంకర్ దయాల్ శర్మ వివరించారు. సంఘటితంగా పనిచేస్తే జర్నలిస్టుల హక్కులు, ప్రయోజనాలు బలపడతాయని ఆయన పేర్కొన్నారు.తూప్రాన్, మనోహరాబాద్ మండలాల నుండి పలువురు మీడియా ప్రతినిధులు హాజరై సభ్యత్వం నమోదు చేసుకున్నారు. కార్యక్రమం సౌహార్దంగా ముగిసింది.

# ఆదిత్య కాలనీలో గుంపులు గుంపులుగా వీధి కుక్కల స్వైర విహారం

### - భయభ్రాంతులకు గురవుతున్న కాలనీ వాసులు-



**మెదక్ బ్యూరో : నగర నిజం: తూప్రాన్ మున్సిపాలిటీ లోని 6వ వార్డు ఆదిత్య కాలనీ లో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా విచ్చల విడిగా తిరుగుతూ స్వైర విహారం చేస్తున్నాయి..చిన్న పిల్లలు స్కూల్ కు వెళ్లాలంటే, మహిళలు బయటకు రావాలంటే భయపడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కలను తీసుకెళ్లాలని కోరుతున్నారు.**

# పుస్తకాల పఠనాన్ని అలవాటు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య.

### చిన్నారి నుంచి సీనియర్ సిటిజన్ వరకు అందరికీ గ్రంథాలయ సేవలు

### గ్రంథాలయంలో క్విజ్, వ్యాస రచన పోటీలు , జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు విశేష స్పందన.





మెదక్ బ్యూరో: నగర నిజంసంగారెడ్డి జిల్లా.58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సారథ్యంలో సోమవారం క్విజ్ , వ్యాస రచన పోటీలను సందడిగా నిర్వహించారు. గ్రంథాలయ శాస్త్రం, పుస్తక పఠన ప్రాధాన్యం, చదివే అలవాటు పెంపు, ఉత్తమ చదువరి ప్రోత్సాహకం వంటి విషయాలపై విద్యార్థులను ప్రోత్సహిస్తూ పోటీలు నిర్వహించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , సరస్వతి దేవి, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు పుష్పమాలలు అర్పించి, అనంతరం గ్రంథాలయ ప్రతిజ్ఞతో వారోత్సవాల ప్రారంభోత్సవాన్ని ప్రారంభించారు.వారి అధ్వర్యంలో గ్రంథాలయ ప్రతిజ్ఞ తో కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రంథాలయంలో లభించే అన్ని రకాల పుస్తకాలను చిన్నారుల నుండి సీనియర్ సిటిజెన్స్ వరకు అందరూ చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు.. ముద్రిత గ్రంథాలతో పాటు డిజిటల్ గ్రంథాలయాలు ఆధునిక కాలంలో అత్యంత ప్రాముఖ్యమని, వాటిని అభివృద్ధి చేయడానికి సి.యస్.ఆర్ నిధుల సహకారం అందించే దిశగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.గ్రంథాలయం అందిస్తున్న సేవలు, పాఠకుల అవసరాలు, అభివృద్ధి చేయవలసిన అంశాలపై వివరణాత్మకంగా గ్రంథాలయ అధికారులను అడిగితెలుసుకున్నారు.పోటీల్లో పాల్గొన్న వివిధ విద్యాసంస్థల విద్యార్థులను అభినందించిన కలెక్టర్, పోటీ పరీక్షల పుస్తకాలు మాత్రమే కాకుండా నవలలు, సాంస్కృతిక గ్రంథాలు, అకాడమీ పబ్లికేషన్లు, పత్రికలు తదితరాలను చదివే మంచి అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రశాంత్, శోభారాణి, వరలక్ష్మి, సావిత్రి, కృష్ణమూర్తి, నాగరాజు తదితరులతో పాటు అనేకమంది పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# వనస్థలిపురంలో "రాక్ 'ఎన్' రోల్" మహిళల స్టోర్ ఘనంగా ప్రారంభం





ఎల్బీనగర్, నవంబర్17, (నగర నిజం) వనస్థలిపురం రైతు బజార్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "రాక్ 'ఎన్' రోల్" మహిళల ప్రత్యేక స్టోర్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బి.ఎన్.రెడ్డి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్, హనుమాన్ దేవాలయం డైరెక్టర్ కవిత, క్రిస్టియన్ కాలనీకి చెందిన హరీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అతిథులు మాట్లాడుతూ మహిళలకు ట్రెండీ ఫ్యాషన్ వేర్, యాక్ససరీస్, ఇతర విభిన్న వస్తువులను ఒక్కే చోట అందించే ఈ స్టోర్ స్థానిక ప్రాంత మహిళలకు మరింత సౌకర్యం కల్పిస్తుందని అభిప్రాయపడ్డారు.

# జూబ్లీహిల్స్ బైఎన్నికల ఫలితంపై బూర నర్సయ్య గౌడ్ స్పందన

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం



హైదరాబాద్, నవంబర్17, (నగర నిజం): జూబ్లీహిల్స్ బైఎన్నిక ఫలితాలపై బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని, అయితే ఈ ఫలితం కాంగ్రెస్ అసలు బలం కాదని, ప్రత్యేక రాజకీయ మరియు సామాజిక పరిస్థితుల ప్రతిఫలం మాత్రమేనని స్పష్టం చేశారు. "వాపును చూసి బలుపు అనుకోవొద్దు" నర్సయ్య గౌడ్ వ్యాఖ్య కాంగ్రెస్ విజయం వెనుక ఉన్న ప్రధాన కారణాలను ఆయన ఇలా పేర్కొన్నారు: 1.అభ్యర్థి నవీన్ యాదవ్‌కు సానుభూతి తరంగం కుటుంబంపై ఉన్న భావోద్వేగం ఓట్లలో ప్రతిఫలించి, భారీగా ప్రభావం చూపిందని తెలిపారు. 2. ఎంఐఎం పూర్తి స్థాయి సపోర్ట్ ఎంఐఎం అధినేత మద్దతుతో పాటు ముస్లిం క్రిస్టియన్ వర్గాలు మూకుమ్మడిగా కాంగ్రెస్‌కు ఓటు వేసిన కారణం కీలకమని అన్నారు. 3.భారీ ఖర్చులు ప్రలోభాలు "300 కోట్లు ఖర్చు, ఓటుకు ?5000, చీరలు, ఇతర ప్రలోభాలు%ొ% ఇవన్నీ అందరికీ తెలిసిన విషయాలే" అని ఆయన ఆరోపించారు. 4.అజారుద్దీన్‌కు హడావుడిగా మంత్రి పదవి ఈ నిర్ణయం బైఎన్నిక దృష్టిలో పెట్టుకొని తీసుకున్న రాజకీయ చర్య అని అన్నారు. 5.ప్రభుత్వం మొత్తం శక్తి కాంగ్రెస్ తరఫున పనిచేసింది మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు అందరూ ఒకే బృందంలా పనిచేశారని పేర్కొన్నారు. 6.'లేని హామీలు' ప్రజల్లో కలిగిన భ్రమ, ముఖ్యమంత్రి ప్రకటించిన కొత్త హామీలు ప్రజల్లో తాత్కాలిక ఆశలు పెంచాయని, అది కాంగ్రెస్‌కు లబ్ధి చేకూర్చిందని అన్నారు. "కాంగ్రెస్ వైఫల్యాలు ఒక్క బైఎన్నికతో ఎవరూ మర్చిపోలేదు"నర్సయ్య గౌడ్ విమర్శలు: 6 గ్యారెంటీలు అమలు లేకపోవడం 420 హామీలపై పురోగతి లేకపోవడం అనేక అవినీతి కేసులు ఒక్క బైఎన్నిక గెలిచిందని ఈ వైఫల్యాలను ప్రజలు మరచిపోయారని కాంగ్రెస్ భావించడం ఆత్మవంచన అని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల చరిత్ర %–% నర్సయ్య గౌడ్ చూపించిన గణాంకాలు , 2009 కాంగ్రెస్ (విష్ణువర్ధన్ రెడ్డి): 40%, 2014 నవీన్ యాదవ్ (ఎంఐఎం సపోర్ట్): 25%, 2018 నవీన్ యాదవ్ (ఇండిపెండెంట్): 12%, 2023 %–% అజారుద్దీన్ (కాంగ్రెస్): 35% "ఈసారి ఫలితం కాంగ్రెస్ బలం కాదు, ప్రత్యేక రాజకీయ పరిస్థితుల వల్ల వచ్చిన తీర్పు" అన్నారు. బీఆర్ఎస్ కూడా భారీ స్థాయిలో ఖర్చు పెట్టి ఓటుకు ?2000 ఇచ్చిన విషయాన్ని గుర్తించారు. బైఎన్నికలు సాధారణంగా అధికార పార్టీకి అనుకూలమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఒక్క బైఎన్నికను కూడా గెలవలేదని గుర్తుచేశారు. బీజేపీ శక్తి పెరుగుతున్నదని నర్సయ్య గౌడ్ వ్యాఖ్య గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 76 లక్షల ఓట్లు %–% 35% సాధించిందని రెండు ఎంఎల్సీ స్థానాలు గెలిచిందని జూబ్లీహిల్స్‌లో మైనారిటీ ఓటు ప్రభావం, పార్టీ నిర్మాణం బలహీనత మరియు డబ్బు రాజకీయాలు ప్రతికూలంగా పనిచేశాయని తెలిపారు."గెలుపో ఓటమో బీజేపీలో అది సమిష్టి బాధ్యత. ఒక్కరిని టార్గెట్ చేయడం సరికాదు" అని స్పష్టం చేశారు. "వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వమే" కనీసం 1 కోటి పైగా ఓట్లు బీజేపీకి రావచ్చు అనే బలమైన పరిస్థితి వుందని, కేంద్ర%–%రాష్ట్ర స్థాయిలో పార్టీ అగ్రనాయకత్వం పూర్తి స్థాయి పోరాట ప్రణాళికను సిద్ధం చేస్తోందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ కీలక డిమాండ్లు 1.42% బీసీ రిజర్వేషన్ అమలు చేసే వరకు ఎన్నికలు పెట్టకూడదు. 2. కేసు కోర్టులో ఉండగానే ఎన్నికలు పెట్టడం అంటే బీసీలను మోసం చేయడం. 3.అవసరమైతే సుప్రీం కోర్ట్ వరకు పోరాటం. 4. కుల గణన గణాంకాలు వెంటనే పబ్లిక్ చేయాలి. 5.50% రిజర్వేషన్ సీలింగ్ సామాజిక న్యాయానికి అడ్డంకి%–% దానిని రద్దు చేయాలి. 6."ఒకే దేశం %–% ఒకే చట్టం%ొ%బీసీలకు వేరే న్యాయం ఉండకూడదు." 7. 42% బీసీ రిజర్వేషన్ చట్టబద్ధం చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలని డిమాండ్. 8. బీసీ డిక్లరేషన్‌లోని 49 అంశాలు అమలు చేయడానికి ఎలాంటి లీగల్ అడ్డంకులు లేవని, ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే వెంటనే అమలు చేయాలని బీజేపీ అభిప్రాయం.

# రివైజ్ హౌస్ ట్యాక్సుల పేరుతో జరుగుతున్న అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జోనల్ కమీషనర్‌కి బీజేపీ కార్పొరేటర్ల వినతిపత్రం



ఎల్బీనగర్, నవంబర్ 17, (నగర నిజం) ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో, హౌస్ ట్యాక్స్ రివైజ్ పేరుతో బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్స్పెక్టర్లు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ భయపెడుతున్నారని పేర్కొంటూ జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ (ఐఏఎస్) కి మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి తో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ రివైజ్ పేరుతో రెసిడెన్షియల్ హౌస్ ట్యాక్సును అవివేకంగా పెంచడం వల్ల సాధారణ కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన అధ్యయనం లేకుండా, స్థల పరిశీలన చేయకుండా అధిక ట్యాక్సు విధించడం ప్రజలపై భారం పెంచుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా, చిన్న వ్యాపారులు ఇళ్ల వద్ద పెట్టుకునే సాధారణ బోర్డులకే కమర్షియల్ ట్యాక్స్ వేయడం పూర్తిగా అన్యాయం అని తెలిపారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా నిర్వచనాలు లేకుండా హౌస్ ట్యాక్సులు పెంచడం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్య అని స్పష్టం చేశారు. ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి, ఉద్రిక్తతలను దృష్టిలో పెట్టుకొని, అక్రమంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాత రెసిడెన్షియల్ ట్యాక్సులను రివైజ్ చేయకుండా, ట్యాక్స్ విధానం పారదర్శకంగా, ప్రజలపై భారంలేకుండా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, చింతల అరుణ, సురేందర్ యాదవ్, నాయికోటి పవన్ కుమార్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హస్తినాపురం డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరిన కార్పొరేటర్ సుజాత నాయక్




హస్తినాపురం, నవంబర్ 17, (నగర నిజం) సోమవారం: హస్తినాపురం డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అనేక అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాల్సిందిగా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కోరినట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. జోనల్ కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అగ్రికల్చర్ కాలనీలో 50 ఫీట్ల రోడ్ నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని, విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీలో మిగిలిపోయిన సీసీ రోడ్ పనులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా నందనవనం స్మశానవాటికలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను తక్షణం ప్రారంభించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. స్పందించిన జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, పై పనులన్నింటికీ నిధులు మంజూరు చేయడమే కాకుండా నందనవనం స్మశానవాటిక అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో, జిహెచ్ఎంసి పరిధిలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని సుజాత నాయక్ హర్షం వ్యక్తం చేశారు.

# నాగోల్ బండ్లగూడ చౌరస్తాలో మార్వాడి వెజిటేబుల్స్, ఫ్రూట్స్, మార్వాడి బేకరీ, టిఫిన్స్ ప్రారంభం









నాగోల్ / నగరనిజం: నాగోల్ లోని బండ్లగూడ చౌరస్తాలో ప్రొపరైటర్ వాసుదేవ్ కచ్చావా నేతృత్వంలో మార్వాడి వెజిటేబుల్స్ అండ్ ఫ్రూట్స్, మార్వాడి బేకరీ అండ్ టిఫిన్స్ నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని రకాలైన కూరగాయలు పండ్లు, బేకరీ ఐటమ్స్, అన్ని రకాలైన టిఫిన్లు ఎంతో సుచి శుభ్రతతో మంచి క్వాలిటీతో మంచి రుచితో అందుబాటు ధరల్లో లభిస్తున్నాయని తెలిపారు. టిఫిన్స్ లలో ఈ చుట్టుపక్కల ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా వెరైటీ రుచికరమైన టిఫిన్లు మా వద్ద ప్రత్యేకంగా లభిస్తున్నాయని తెలిపారు. ఈ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ఒక్కసారి విచ్చేసి మా రుచులను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9950514370,9950281208, నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.




# శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి టి అండ్ టిఫిన్ సెంటర్‌లో అయ్యప్ప స్వాములకు అల్పాహారం లభ్యం




దిల్షుక్నగర్/ నగర నిజం: దిల్షుక్నగర్ లోని దుర్గా నగర్ కాలనీ దుర్గామాత ఆలయం పక్కన పిల్లర్ నెంబర్ 1541 ఎదురుగా ప్రొపరైటర్ గురుస్వామి నగేష్ గౌడ్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి టి అండ్ టిఫిన్ సెంటర్ లో అయ్యప్ప స్వాములకు అల్పాహారం చాలా తక్కువ ధరకే అందిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మావద్ద సుచి శుభ్రతతో సరికొత్త రుచితో కేవలం 30 రూపాయలకు ఏదైనా ఐటమ్ లభిస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వాములే ఈ వంటకాలు అన్ని తయారు చేస్తారని అన్నారు. అయ్యప్ప స్వాములకు మంచి రుచిగల అల్పాహారం అందించాలనే లక్ష్యంతో గత 17 ఏళ్ల నుండి ఇక్కడ అల్పాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే మా వద్ద ఇడ్లీ, గీ ఇడ్లీ, దోష, పాలకూర వడ, పూరి, మైసూర్ బోండా, సెట్ దోశ ప్రత్యేకంగా మా వద్ద స్పెషల్ అని అన్నారు. హైదరాబాదులోని వివిధ ప్రాంతాల నుండి అయ్యప్ప స్వాములు అత్యధికంగా ఇక్కడకి విచ్చేసి అల్పాహారం తీసుకుంటారని అన్నారు. కావున అయ్యప్ప స్వాములు ఇక్కడికి విచ్చేసి మీకు నచ్చిన అల్పాహారం తీసుకోవాలని సూచించారు. అట్లాగే అన్ని శుభకార్యాలకు, అయ్యప్ప స్వాముల పూజలకు క్యాటరింగ్ ఆర్డర్స్ తీసుకుంటామని అన్నారు. మరిన్ని వివరాల కొరకు 8303365529 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు. ఇక్కడ చాలా సుచి శుభ్రతతో మంచి రుచితో అయ్యప్ప స్వాములకు అల్పాహారం అందిస్తున్నారని అయితే ఈ చుట్టుపక్కల ప్రాంతంలో ఈ విధంగా ఎక్కడ టేస్ట్ లేదని పేర్కొంటూ అక్కడికి రెగ్యులర్ గా వచ్చే అయ్యప్ప స్వాములు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# సౌమ్యాస్ స్కిన్ క్లినిక్ ఉచిత మెగా డెర్మటాలజీ క్యాంప్‌కు విశేష స్పందన





మనసురాబాద్, నవంబర్ 17 (నగర నిజం) : మనసురాబాద్ సహారా రోడ్‌లోని సౌమ్యాస్ స్కిన్ క్లినిక్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత డెర్మటాలజీ మెగా క్యాంప్‌కు స్థానిక ప్రజలు భారీగా హాజరయ్యారు. పేషెంట్లకు ఓపి తో పాటు ఉచిత మందుల పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ కార్తీక్ సుంకి మాట్లాడుతూ...శీత కాలం ప్రారంభమైన సందర్భంలో చర్మవ్యాధులు పెరుగుతుంటాయని, స్థానికులకు నిపుణుల చికిత్స అందుబాటులో ఉండేలా క్లినిక్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. చర్మ అలర్జీలు, మొటిమలు, ఇన్ఫెక్షన్లు, సోరియాసిస్, హెయిర్, లేజర్, కాస్మోటాలజీ, హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ వంటి సమస్యలకు ప్రత్యేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. దాదాపు 250 మందికి పైగా క్యాంప్‌లో సేవలు పొందినట్లు వెల్లడించారు.డాక్టర్ ఎస్. శ్రీనాథ్ మాట్లాడుతూ... ఇలాంటి శిబిరాలను రెగ్యులర్‌గా నిర్వహిస్తామని, స్థానికులు ఈ అవకాశాన్నివినియోగించుకోవాలని కోరారు. చర్మ వైద్య సదుపాయాలు ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు.తదనంతరం డాక్టర్ వినాయక్ మాట్లాడుతూ...స్థానికంగా చర్మవ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ సేవలు పెద్ద మద్దతు ఇవ్వనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల బృందం ,సిబ్బంది ,మెడికల్ రిప్రజెంటివ్ లు స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మారేడ్పల్లిలో నూతన తాసిల్దార్‌కు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



మారేడ్పల్లి, 17 నవంబర్ 2025, (నగర నిజం) :మారేడ్పల్లి తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ మమ్మద్ అసదుల్లా ఖాన్‌ను అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. అదే విధంగా ఇంతవరకు ఎఫ్ ఎఫ్ సిగా సేవలందించిన డిప్యూటీ తాసిల్దార్ రాజు నాయక్‌కు ధన్యవాదాలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ సికింద్రాబాద్ డిసిసి జిల్లా చైర్మన్ గంట రాజు సాగర్, సీనియర్ నాయకులు అబ్దుల్ నిస్సార్,జాఫర్, కొమరమ్మ, యూసుఫ్, అంజయ్య యాదవ్, చంద్రకళ, గోక రమేష్, నిస్సార్, రవి, అశ్విన్ తదితరులు ఉన్నారు.

# మాన్సూరాబాద్‌లో యువతిపై వేధింపులు ఆత్మహత్య కేసు నమోదై దర్యాప్తు ప్రారంభం




ఏల్.బి.నగర్/ మాన్సూరాబాద్, 17 నవంబర్ 2025, (నగర నిజం) :మాన్సూరాబాద్ వాంబే కాలనీలో ఓ బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై పోలీసు అధికారులు క్రైమ్ నెంబర్ 1199/2025 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వాంబే కాలనీ నివాసి కుంచం సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఆయన తెలిపిన మేరకు, తన కుమార్తె కుంచం గంగోత్రి (21) అబ్దుల్లాపూర్‌మెట్‌లోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజీ బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. ఒక సంవత్సరం క్రితం ఆమె భాను అనే యువకుడితో పరిచయం ఏర్పడి 26.02.2025న కీసరగుట్టలో ప్రేమ వివాహం చేసుకుంది. అయితే ఇరువైపుల కుటుంబాలు ఈ వివాహాన్ని అంగీకరించలేదు.ఫిర్యాదుదారుడి ప్రకారం, నవంబర్ 16న భాను, అతని బావ భరత్ ఇంటికి వచ్చి 30 లక్షలు, 10 తులాల బంగారం డిమాండ్ చేస్తూ బెదిరించారని పేర్కొన్నారు. తర్వాతి రోజు సైదులు పనికి వెళ్లగా, ఇంట్లో భార్య దుర్గమ్మ, కుమార్తె గంగోత్రి మాత్రమే ఉన్నారు. కొద్దిసేపటికి గంగోత్రి గదిని లోపల నుంచి మూసుకుని బయటకు రాకపోవడంతో పొరుగువారి సహాయంతో తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లగా, ఆమె చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉండటాన్ని గుర్తించారు. కిందకు దించి చూడగా అప్పటికే మరణించినట్లు తెలిసింది. గదిలో ఆత్మహత్యా పత్రం కూడా లభ్యమైంది.ఈ ఘటనపై గంగోత్రి మరణానికి భాను, యెల్లస్వామి, జయమ్మ, భరత్, నందిని, జనర్సు వెంకటేశ్వర్లును కారణమని సైదులు ఫిర్యాదులో పేర్కొన్నారు.పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

